క్లుప్తంగా

13 వరకు డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు

కొల్లాపూర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం కోసం ఈనెల 13 వతేదీ వరకు దోస్త్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్‌నెం.9290086457, 8519991419 కు సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దకొత్తపల్లి: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన పల్లెమోని మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పారటతఈ నాయకుడు జగదీశ్వర్‌రావు బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం చేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి, వీరయ్య, మురళీధర్‌రెడ్డి, శ్రీను, శ్రీశైలం, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మొక్కల పంపిణీ

తాడూరు: తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా మొక్కలు నాటాలని ఎంపీడీఓ గంగమోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటికి 6 మొక్కల చొప్పున మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్, మహిళలు పాల్గొన్నారు.

శిక్షణా శిబిరం తనిఖీ

తాడూరు: మండలంలోని మేడిపూర్, సిర్సవాడ గ్రామాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణా కేంద్రాలను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిక్షణలో నేర్చుకున్న వివిధ అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



పెద్దకొత్తపల్లి: మండలంలోని ఎరువుల దుకాణాదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఏఓ రమేశ్ హెచ్చరించారు. మండలంలోని సాతాపూర్ ఎరువుల దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులు తప్పని సరి రశీదులు ఇవ్వాలని సూచించారు. ధరల పట్టిక ఏర్పాటు చేయాలన కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలోని మన గ్రోమోర్‌లో శనివారం ఏఓ చిన్న హుస్సేన్ రికార్డులను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రామకృష్ణ తదితరులు ఉన్నారు.

చెక్కు పంపిణీ

కల్వకుర్తి: మండలంలోని లింగసానిపల్లిగ్రామానికి చెందిన రాములమ్మకు సీఎం సహాయనిధి మంజూరైన రూ.60వేల విలుగ గల చెక్కును ఎంపీ రాములు బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు.

కోడేరు: మండల కేంద్రానికి చెందిన పవన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

నోట్ పుస్తకాల పంపిణీ

కోడేరు: మండలంలోని కొండ్రావుపల్లికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు నడింపల్లి గోపాల్ రెడ్డి మనుమరాలు స్మారతి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం బాలకిష్టయ్య, విద్యా కమిటీ చైర్మన్ కుర్మయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎఫ్ జిల్లా కో ఇన్‌చార్జ్‌గా రమేశ్

పెంట్లవెల్లి: కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఆర్కల రమేష్‌ను మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి పాలమూరు జిల్లా కో ఇన్‌చార్జ్‌గా శనివారం నియామించారు. మాదిగ విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రుణాల పంపిణీ

కల్వకుర్తి రూరల్: పట్టణంలో వీధి వ్యాపారాలు చేసుకుంటున్న ఆరుగురికి మొత్తం రూ.8 లక్షల విలువ గల రుణాలను పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి శనివారం అందజేశారు. కల్వకుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. శ్యాం, రామునాయక్, వెంకటయ్య, ఈఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

లింగాల: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ గీతాంజలి అన్నారు. శనివారం మండలంలోని మల్లోనిచెర్వుతండా వెళ్లే మార్గంలో మొక్కలను నాటే పనులను, అదే విధంగా మండల కాంప్లెక్స్ సముదాయంలో నాటిన మొక్కల చుట్టూ పెరిగిన గడ్డిని తీసే పనులను ఎంపీడీఓ పరిశీలించారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన



కల్వకుర్తి ఆర్టీసీ డిపో గేట్ ధర్నాలో..



అచ్చంపేట ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

కల్వకుర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తిస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి గవర్నర్‌కు పంపించారు. గవర్నర్ ఆమోదం పొందకపోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు శనివారం కల్వకుర్తి ఆర్టీసీ డిపో ఎదుట గేట్ ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. గేట్ ధర్నాలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉదయం 8 గంటల వరకు డిపో గేటు ఎదుట బస్సులను నిలిపివేశారు. గవర్నర్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నాగర్‌కర్నూల్‌లో విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు సర్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయం కోసం శనివారం పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ వర్షాల కారణంగా రైతులు, పేదలు అవస్థలు పడుతుంటే సీఎం కేసీఆర్ వారిని పరామర్శించపోవడం దారుణమన్నారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికసాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, పాదిల రామయ్య, కేతెపల్లి సత్యనారాయణ, తిరుపతయ్య, వెంకటస్వామి, బాలస్వామి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో నాయకులు రాజు, చంద్రయ్య, పెంటయ్య, తరుణ్, కృష్ణయ్య, శ్రీనివాసులు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

తాడూరు: సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు.

వెల్దండ: మండల కేంద్రంలోని హైదరాబాదు-శ్రీశైలం జాతీయ రహదారిపై పంచాయతీ కార్మికులు కోలాటం, బతుకమ్మ ఆటలు ఆడుతూ నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మురళీధర్, బొజ్జయ్య, లక్ష్మీనారాయణ, విమల్ తదితరులు ఉన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌కు కార్మికులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సాయిబాబు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహేష్, మండల అధ్యక్షుడు సైదులు, లింగస్వామి, వెంకటయ్య, కుర్మయ్య, చంద్రయ్య, అక్కమ్మ, బాలకి ష్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో మాట్లాడుతున్న శ్రీనివాసులు



తాడూరులో వంటావార్పు..



వెల్దండలో ..

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

కల్వకుర్తిరూరల్: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బందితో తొలగింపజేశారు.

గ్రూప్ -2 పరీక్షలు వాయిదా వేయాలి

ఊర్కొండ: గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంతం విజయుడు, సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలే గణేష్ డిమాండ్ చేశారు.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి తరలుతున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఆకుల దయాకర్, కంతం శ్రీశైలం, ధార గోపాల్, ఆదినారాయణ ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

కల్వకుర్తిరూరల్: రైతులకు రుణమాఫీ చేయడంతో మండలంలోని మార్చాల రైతువేదిక ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శనివారం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి పాలాభిషేకం చేశారు. అనంతరం గౌడసంఘం కార్యవర్గానికి ఎన్నికైన రాంచంద్రయ్యగౌడ్, నరేష్‌గౌడ్, జంగయ్యగౌడ్‌లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రంగయ్య, వార్డు సభ్యులు లింగం, గౌస్, కృష్ణయ్య, రాంరెడ్డి, బాలయ్య తదితరుల పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

చారకొండ: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని పశువైద్య లైవ్‌స్టాక్ అధికారి షేక్ మదర్ అన్నారు. మండలంలోని కమాల్‌పూర్, లీమ్మాయిపల్లి గ్రామాల్లో శనివారం పశువులకు టీకాలు వేశారు. గోపాల మిత్ర శివరాం , గిరిబాబు తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

కల్వకుర్తి: సికింద్రాబాద్ గ్రీన్ ల్యాండ్‌లో నిర్వహించిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఏ పురస్కార్ అవార్డ్స్ కార్యక్రమంలో 2022-23 సంవత్సరానికి గాను ఆమనగల్లు బ్రాంచ్‌కు 25 అవార్డులు వరించారు. లయన్స్ మల్టీపుల్ డిస్ట్రిక్ 636 క్లబ్‌ల్లో ఔట్‌స్టాండింగ్ అధ్యక్షుడిగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడిగా బి.కర్ణాకర్‌రెడ్డిని ఎంపిక చేసి సన్మానించారు.

కల్వకుర్తిరూరల్: లయన్స్ క్లబ్ కల్వకుర్తికి పలు అవార్డులు లభించారు. 2022-23 సంవత్సర కాలంలో కల్వకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలకు గవర్నర్ జూలూరి రఘు అవార్డులను అందజేశారు. ఉత్తమ క్లబ్, ఉత్తమ అధ్యక్షుడిగా రమేశ్, కార్యదర్శిగా శ్రీధర్, కోశాధికారిగా వెంకటేష్‌లకు రఘు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో గోవింద్ శ్రీనివాస్, దుబ్బ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న క్లబ్ సభ్యులు

ఇంటింటికీ బీజేపీ ప్రచారం



మాట్లాడుతున్న ఆచారి

వెల్దండ: మండలంలోని బద్రిగానితండాలో శనివారం బీజేపీ ఇంటింటి ప్రచారంలో భాగంగా జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శేఖర్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, మోహన్‌రెడ్డి, చక్రవర్తిగౌడ్, రామస్వామి, శ్రీనివాసచారి, రవికుమార్, తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని మామిళ్లపల్లిలో అచ్చంపేట నియోజవర్గ బీజేపీ నాయకుడు శ్రీకాంత్ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్, బాలస్వామి, శేఖర్, భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలో గడప గడపకు కమలం, గుండె గుండెకు ఎల్లేని కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమశిల సిద్దేశ్వరం వంతెన, కుట్టు పరిశ్రమ, విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న ఉమాదేవికి రాజస్థాన్ రాష్ట్రంలోని సన్ రైజ్ యూనివర్సిటీ డాక్టరేట్ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ ఇన్నోవేషన్ సొల్యూషన్ ఫర్ వాటర్ పొల్యూషన్ ప్రాబ్లమ్స్ బై యూసింగ్ యాక్టివేటెడ్ కార్బన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు.

అమ్రాబాద్: అమ్రాబాద్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకురాలు రాధకు రసాయన శాస్త్రం విభాగంలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు.

కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణానికి చెందిన బిజ్జ మధుసూదన్ డాక్టరేట్ అందుకున్నారు. జంతు శాస్త్రంలో వరితెగుళ్ల యొక్క ప్రధాన కీటకాల నిర్వహణలో కొన్ని మొక్కల యొక్క సమర్థత, అనుకూలతల అంశంపై పరిశోధనలు చేశారు.

వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని అపోలో ల్యాబ్ వద్ద మిత్రా ఫౌండేషన్ సహకారంతో శనివారం నిర్వహించిన వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. 225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, ఆకుతోట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరిని విజయవంతం చేద్దాం



కల్వకుర్తిరూరల్: రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవులకు అన్ని పార్టీలు సమాన నిష్పత్తిలో టికెట్లు కేటాయించాలన్న డిమాండ్‌తో ఈ నెల 13న నిర్వహించే యాదవ యుద్ధభేరిని విజయవంతం చేయాలని యాదవ్ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ యాదవ్ కోరారు. శనివారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, రుక్కయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, సాయిబాబ, సత్యానందం యాదవ్, మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళను తల్లిదండ్రులకు అప్పగింత

మన్ననూర్: శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు చెన్నైకి చెందిన వనజ ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయలుదేరింది. చెన్నై నుంచి విమానంలో హైదరాబాద్‌కు చేరుకొని అక్కడ నుంచి క్యాబ్ ద్వారా శ్రీశైలానికి బయలుదేరింది. అర్ధరాత్రి మన్ననూర్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను నిలిపివేశారు. క్యాబ్ డ్రైవర్‌కు పొంతన లేని సమాధానాలు తెలపడంతో అనుమానంతో అమ్రాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు పోలీసులు మన్ననూర్ చెక్‌పోస్ట్ వద్ద మహిళను గుర్తించి పోలీసులు వివరాలు సేకరించారు. బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు మహిళ తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. దీంతో బాధిత తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఆమెను అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. అమ్రాబాద్‌కు వచ్చిన తల్లిదండ్రులకు వనజను పోలీసులు అప్పగించారు.

ఆంజనేయస్వామికి పూజలు

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేటలోని అభయాంజనేయస్వామికి శనివారం భక్తులు పూజలు చేశారు. సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు దత్తుశర్మ, ప్రవీణ్, శ్రీనివాస్ శర్మ ఉన్నారు.

మద్యం దుకాణాల టెండర్‌కు దరఖాస్తు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లాలోని 67 మద్యం దుకాణాల టెండర్ కోసం జిల్లా ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో శనివారం కల్వకుర్తిలోని 38 దుకాణం కోసం ఒక దరఖాస్తు వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఫయాజుద్దీన్ తెలిపారు. ఇప్పటివరకు రెండు దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.

ముర్రుపాలు శిశువుకు ఆరోగ్యం



ఉప్పునుంతలలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు

ఉప్పునుంతల: పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు తాగిస్తే రోగనిరోధక శక్తితో ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూరర్‌వైజర్లు బీపాషా, అమృతమ్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 4, 2వ అంగన్‌వాడీ సెంటర్లతోపాటు మండలంలోని తాడూరు అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. మండల కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. సర్పంచ్ కట్టా సరిత, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, భార్గవి, విమల, గర్భిణులు, బాలింతలు, బాలబాలికలు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సూపర్‌వైజర్ వనజ హాజరై మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమన్నారు. సర్పంచ్ అశోక్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు ఊరగుట్ట, పస్పుల గ్రామాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభారాణి గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

మన్ననూర్: అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని తెలంగాణ ఇల్లు భూమి సాధన సమితి (బీఎల్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటూ మన్ననూర్ దళిత కుటుంబాలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా దళితుల స్థితగతులను తెలుసుకున్నారు. దళితబంధు ఇవ్వాలని ఈ నెల 8వ తేదీన అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం



ఉప్పునుంతల: జాతీయ ఉపాధిహామీ పథకంలో పండ్ల తోటల పెంపకం కోసం వందశాతం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని ఈజీఎస్ ఏపీఓ సుదర్శన్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన గ్రామైక్య మహిళ సంఘాల ఈసీ సమావేశంలో ఆయన పాల్గొని పండ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. ఉపాధిహామీ జాబ్‌కార్డు, బోరు బావి కలిగి ఉన్న ఎస్టీ, ఎస్సీ, చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మూడేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఐకేపీ ఏపీఎం సైదులు, గ్రామైక్య సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

రాంరెడ్డిపల్లిలో సినిమా యూనిట్ సందడి



ఊర్కొండ: మండంలోని రాంరెడ్డిపల్లిలో సినిమా యూనిట్ సందడి చేశారు. శనివారం కృష్ణ చైతన్య సినిమా యూనిట్‌లో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని చూసేందుకు గుమిగూడారు. ప్రొడ్యూసర్లు మారం రాకేష్ కుమార్, పాతర్ల రామాంజనేయులు, డైరెక్టర్ అజయ్ కౌండిన్య, హీరో సాయి జస్వంత్, విలన్ రాఘవేందర్ రెడ్డి, సహాయ నటులు ఉన్నారు.

నేడు కొల్లాపూర్‌కు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ రాక

కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణంలోని మహెబూబ్ పంక్షన్‌హాల్‌లో నేడు నిర్వహించే వాల్మీకి బోయల ఆత్మగౌరవ సభకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని ఆపార్టీ నాయకులు వెల్లడించారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. సభకు వాల్మీకి బోయలు తరలిరావాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఈసీ మెంబర్ గగనం శేఖరయ్య, అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి, ఇన్‌చార్జ్ నల్లబోతుల వెంకటేష్‌నాయుడు, జిల్లా నాయకులు కేశపాగ వెంకటేష్, ఉన్నారు.

ఉపాధి హామీ పేదలకు వరం

అమ్రాబాద్: జాతీయ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరం లాంటిదని డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ శ్రీనివాసులు అధ్యక్షతను 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2022 జనవరి నుంచి 2023 మార్చి వరకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన రూ.7.7 కోట్ల నిధులతో చేసిన పనులకు సంబంధించి పదిమంది డీఆర్‌పీటీలు, ఎస్‌ఆర్‌పీ తోపాటు వీఎస్‌పీ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలు చేపట్టారు. రూ.88,678 నిధులను రికవరీ చేయాలని ఆదేశించారు. అదనపు డీఆర్‌డీఓ రాజ్యలక్ష్మి, ఎంపీడీఓ రామ్మోహన్, ఎస్‌ఆర్‌పీ అనీల్‌కుమార్, అంబుడ్స్‌మెన్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే సామాజిక న్యాయం

నాగర్‌కర్నూల్‌రూరల్: బీఎస్పీతోనే సామాజిక న్యాయం వస్తుందని అసెంబ్లీ బీఎస్పీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ గడ్డమీద నీలి జెండా ఎగరేద్దామని కార్యకర్తలకు సూచించారు. అనంతరం నాగర్‌కర్నూల్ మండల నూతన అధ్యక్షుడిగా దాసరి వెంకటేష్, కార్యదర్శిగా కుసునూరు అంజిలను ఎంపిక చేసి నియామకపత్రాలు అందజేశారు. పసుపుల రామకృష్ణ, అంతటి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మతో స్వీపర్ల నిరసన



నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం స్వీపర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 40వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా శనివారం అంబేడ్కర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాదగిరిగౌడ్, వెంకటయ్య,మహ్మద్ అలీ, నారాయణ, జయమ్మ, అలివేల, రామలక్ష్మయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై బిందు సేద్యం పరికరాలు

బిజినేపల్లి: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీతో రైతులకు బిందుసేద్యం పరికరాలు అందించనున్నట్లు ఎంపీడీవో కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం సబ్సిడీ ఉంటుందని ఆగస్టు 7వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

హైదరాబాద్ తరలిన జూపల్లి అనుచరులు

కొల్లాపూర్: ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరి శనివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికేందుకు కొల్లాపూర్ నుంచి ఆయన అనుచరులు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. శంషాబాద్ ఏయిర్‌పోర్టు నుంచి గాంధీ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



గజమాలతో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

ఉప్పునుంతల: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిక్లరేషన్‌ను ఇంటింటికీ వివరించాలని కోరారు.

బల్మూర్: మండలంలోని గట్టుతుమ్మెన్‌లో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డా.వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వరంగల్ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేశారు.

యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్టు

వెల్దండ: నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని రాష్ట్ర యుజవన కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున యువజన కాంగ్రెస్ మండల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్టు అయినవారిలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రశ్రీనుముదిరాజ్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కొండల్, ఆంజనేయులు, రాహుల్, మహేష్ తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేశ్వర్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరారు. శనివారం సాయంత్రం ఆయన మండల కేంద్రానికి చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున బైక్ ర్యాలీలతో ఘనస్వాగతం పలికారు. చేగుంట నుంచి బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ మీదుగా ఆయన తెలకపల్లికి చేరుకున్నారు. మండల కేంద్రంలో నెహ్రూ చౌరస్తాలో నెహ్రూ, వివేకానంద, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీఎంపీపీ బండ పర్వతాలు తదితరులు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లి: కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి తిమ్మాజీపేట, గుమ్మకొండ, గోరిట, చేగుంట గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. బిజినేపల్లిలో సీనియర్ నేత అమృతరెడ్డి గజమాలతో ఆహ్వానించారు.

నాగర్‌కర్నూల్ క్రైం: కూచుకుళ్ల రాజేష్‌రెడ్డికి శనివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. హౌజింగ్‌బోర్డు కాలనీ నుంచి కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు భారీ ర్యాలీని నిర్వహించారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మన్ననూర్, ప్రశాంతినగర్‌లో అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ శనివారం హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మూడు రోజులుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్త బాల్‌రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు బుచ్చయ్య, ఎంపీటీసీలు శ్రీనువాసులు, రహీం, మాజీ వైస్ ఎంపీపీ సంబు శోభ, చిట్టెమ్మ, సుజాత, పాల్గొన్నారు.